## పేద విద్యార్థులకు అండగా
# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ

- బోయినిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు : భూమయ్య
- "మిషన్ టెన్త్ క్లాస్ - చదువుకో తెలంగాణ" గోడప్రతి ఆవిష్కరణ




**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ టెన్త్ క్లాస్ - చదువుకో తెలంగాణ" కార్యక్రమం భాగంగా రూపొందించిన పోస్టర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమయ్య, ఉపాధ్యాయులు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ వేములవాడ అజయ్, ఎగ్జిక్యూటివ్స్ సాయిల్ల రాకేష్, నరేష్, నిఖిల్, డెవలప్‌మెంట్ ఆఫీసర్,ఉదారి నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎమ్ భూమయ్య మాట్లాడుతూ, ఈ కార్యక్రమం పేద విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుందని, వారి విద్యాభ్యాసానికి దోహదపడుతుందని కొనియాడారు.

## హడల్ పుట్టిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అనూష రెడ్డి

- గ్రామాలలో విస్తృతంగా పర్యటనాలో వాహనాల తనిఖీలు
- శభాష్ అనిపించు కుంటున్న అనుషా రెడ్డి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఆమె మేడ్చల్ డిప్యూటీ తహసిల్దార్ అనూష రెడ్డి . అయితే ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల కోసం ఫ్లయింగ్ స్క్వాడ్ గా నియమించారు. అనూష రెడ్డి ఫ్లయింగ్ స్కార్డుగా నియామకమైన రోజు నుండి హడల్ పుట్టిస్తుంది. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం వరకు విధులను నిర్వహిస్తూ దడ పుట్టిస్తుంది. వాహనాలను తనిఖీలు చేస్తూ, ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాలను పర్యటిస్తుంది. మద్యం సరఫరా, డబ్బులు పంపకాలు వంటి సమాచారం అందగానే నిమిషంలో అక్కడికి చేరుకొని విస్తృతంగా తనిఖీలు చేస్తూ హడల్ పుట్టిస్తుంది. శభాష్ ఫ్లయింగ్ స్కాడ్ అనూష రెడ్డి అని అభ్యర్థులు అంటున్నారు ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ మనం దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పెద్ద ఎత్తున డబ్బులు గాని మద్యం కానీ సరఫరా చేయవద్దని, ఒకవేళ చేస్తూ పట్టుబడితే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడమే మా బాధ్యత అని, ఎవరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని సూచించారు. మద్యం, డబ్బులు సరఫరా చేస్తున్నట్లు ఏమాత్రం అనుమానం వచ్చినా క్షణంలో అక్కడ ఉంటానని ఫ్లయింగ్ స్క్వాడ్ అనుష రెడ్డి తెలిపారు.

## ఇతర పార్టీల వారు ఇచ్చే డబ్బు తీసుకోండి

- బిఆర్ఎస్ కు ఓటు వేయండి - ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఇతర పార్టీల వారిచే డబ్బు తీసుకొని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు వివిధ పార్టీల నేతలు డబ్బులు పంచుతారని, ఆ డబ్బుల ను తీసుకొని బిఆర్ఎస్ మాత్రమే ఓటు వేయాలని సూచించారు. గతంలో తెలవక కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశారని, ఇప్పుడు ఆ తప్పు చేయకుండా బిఆర్ఎస్ కు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలన్ని సస్యశ్యామలంగా ఉండేవని, ఇంటింటికి మంచినీరు, నిరంతరం కరెంటు సరఫరా, చెరువులన్నీ జలకల సంతరించుకొని ఉండేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల లో అభివృద్ధి అంత ఉంటూ పడ్డదని విమర్శించారు. గ్రామాలలో మంచినీటి కటకట ఉందని, కరెంటు సక్రమంగా రావడంలేదని, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని ఘాటుగా విమర్శించారు. మరో రెండేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని,కుంటు పడ్డ గ్రామాలన్నీ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎల్లంపేట మున్సిపాలిటీలో మెజార్టీ స్థానాలను గెలుచుకొని ఎల్లంపేటపై గులాబీ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థులు, నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే
# ఏం చేయాలో తెలుసా? డాక్టర్ ఇచ్చిన సలహా



గత కొన్ని సంవత్సరాలుగా గుండెపోటు కేసుల సంఖ్య వేగంగా పెరిగింది. ట్రైగ్లిజరైడ్లు, చెడు కొలెస్ట్రాల్ గుండెపోటుకు కారణమవుతున్నాయి. అయితే చాలా మంది ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు కేసులు ఎక్కువగా నమోదయ్యాయని నివేదికలు చెబుతున్నాయి. కొంతమందికి గుండెపోటు లక్షణాలు గంటల తరబడి లేదా రోజుల ముందుగానే ప్రారంభమవుతాయని నిపుణులు చెబుతున్నారు. మరికొందరిలో, అవి నిమిషాల్లోనే తీవ్రంగా మారవచ్చు. అయితే, ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే ఏం చేయాలో డాక్టర్ వివరించారు. భారతదేశంలో గుండెపోటు కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వార్తల్లో గుండెపోటుకి సంబంధించిన కేసులు గురించి మనం చూస్తూనే ఉన్నాం ఓ నివేదిక ప్రకారం 40 ఏళ్ల వయసు ఉన్నవారిలో గుండెపోటుల సంఖ్య 25 నుంచి 30 శాతం ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఎలాంటి హెచ్చరిక లేకుండా వస్తోన్న ఆకస్మిక గుండెపోటు కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అంతేకాకుండా అదే సమయంలో సకాలంలో సరైన చికిత్స అందకపోవడం చాలా మంది మరణానికి కారణమవుతుంది. ఇంకా ఈ రోజుల్లో గుండెపోటు గురించి రోజురోజుకీ ప్రజల్లో అవగాహన పెరుగుతుంది. ప్రముఖ యూఎస్ వైద్యుడు కార్డియోవాస్కులర్ సర్జన జెరెమీ లండన్ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు. ఈ వీడియోలో ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు

గుండెపోటు వస్తే ఏం చేయాలో చెప్పారు. గుండెపోటు అనేది ప్రమాదకరమైన పరిస్థితి. అలాంటి సమయంలో భయపడటం వల్ల ప్రాణాల్ని కాపాడుకోవడం కష్టమవుతుంది. అయితే, కొంచెం సాధారణ జ్ఞానం, ధైర్యం ఉంటే చికిత్స అందేవరకు సురక్షితంగా ఉండొచ్చు. 25 సంవత్సరాల అనుభవం ఉన్న కార్డియోవాస్కులర్ సర్జన్ డాక్టర్ జెరెమీ లండన్, ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే ఏం చేయాలో వివరించారు. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఎమర్జెన్సీ నంబర్కి కాల్ చేయండి

మీకు గుండెపోటు వచ్చినట్టు అనిపించి.. అసౌకర్యంగా అనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వండి. ఇంట్లో ఎవరు లేకపోతే.. వెంటనే అత్యవసర నెంబర్కి కాల్ చేసి వారి విషయం తెలియజేయడం చాలా ముఖ్యమని డాక్టర్ అంటున్నారు. మీరు స్పీడ్ డైల్ పెట్టుకుంటే వెంటనే ఎవరో ఒకరికి ఈ విషయాన్ని తెలియజేసి అప్రమత్తం చేయండి. 1 లేదంటే అంబులెన్స్ నెంబర్కి ఫోన్ చేయాలని డాక్టర్ సూచిస్తున్నారు. మీరు స్పృహలో ఉండగానే, మిమ్మల్ని సంప్రదించగల లేదా ఆలస్యం చేయకుండా సాయం అందించగల కుటుంబ సభ్యుడికి లేదా స్నేహితుడికి వెంటనే కాల్ చేయండి. మీ పరిస్థితి గురించి వారికి తెలియజేయడానికి వారితో లైన్లోనే ఉండండి.

మీరు చేయాల్సిన రెండో పని ఆస్ప్రిన్ నమలడం అని కార్డియాలజిస్ట్ వివరించారు. గుండెపోటు సమయంలో ఆస్ప్రిన్ టాబ్లెట్ని ఎప్పుడూ మింగడానికి ప్రయత్నించొద్దు. బదులుగా, దానిని మీ దంతాలతో నమలండి. ఈ ఔషధం గుండెపోటు తీవ్రతను తగ్గిస్తుంది. ఇది గుండెపోటును నిరోధించదు, కానీ షాక్ని తగ్గిస్తుంది. అంటే పరిస్థితి తీవ్రం కాకుండా చూస్తుందని డాక్టర్ చెబుతున్నారు.

### డాక్టర్ ఇచ్చిన సలహా ఏంటో చూడండి

మీరు ఇంట్లో ఒంటరిగా ఉండి గుండెపోటు వస్తే, సాయం కోసం ప్రజలు మిమ్మల్ని సంప్రదించగలిగేలా మీ తలుపులను అన్లాక్ చేయమని డాక్టర్ చెబుతున్నారు. అంతేకాకుండా లైట్లు ఆన్ చేయమని డాక్టర్ లండన్ సలహా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు మిమ్మల్ని సులభంగా చేరుకోగలిగేలా తలుపులు తెరిచి ఉంచడం ఉత్తమం అని ఆయన అభిప్రాయపడుతున్నారు.

### కూర్చోండి లేదా పడుకోండి

గుండెపోటు వల్ల మీరు మూర్ఛపోయి పడిపోవచ్చు. స్పృహ కోల్పోయిన తర్వాత త్వరగా పడిపోవడం వల్ల తలకు గాయాలు కావచ్చు. ఇవి గుండెపోటు సమయంలో ప్రమాదకరం. అందువల్ల, మీకు అసౌకర్యంగా అనిపించిన వెంటనే లేదా ఇబ్బంది కలిగినా వెంటనే పడుకోండి లేదా కూర్చోండి. ఇది మీరు పడిపోకుండా నిరోధిస్తుంది. అంతేకాకుండా తల, శరీరంలోని ఇతర భాగాలకు గాయాలు కాకుండా నిరోధిస్తుందని డాక్టర్ చెబుతున్నారు.

### గుండెపోటుని ఎలా గుర్తించాలి?

గుండెపోటు వచ్చినప్పుడు ఛాతీలో భారం లేదా బిగుతుగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఇది కొన్ని నిమిషాలు ఉంటుంది లేదా వచ్చి వెళుతుంది. ఈ నొప్పి దవడ, భుజం, చేయి లేదా వీపుకు వ్యాపించవచ్చు. శ్వాస ఆడకపోవడం, వికారం, తల తిరగడం లేదా అధిక చెమట కూడా సాధారణ లక్షణాలు.
కొంతమంది ముఖ్యంగా షుగర్ ఉన్నవారు, మహిళలు.. తీవ్రమైన అలసట, అజీర్ణం లేదా పై వెన్నునొప్పి వంటి అసాధారణ లక్షణాలను అనుభవించవచ్చు. గుండెపోటు వల్ల రక్తస్రావం, గడ్డకట్టడం, ఊపిరితిత్తుల్లో ద్రవం చేరడం లేదా మూత్రపిండాలు దెబ్బతినడం వంటి వివిధ సమస్యలు వస్తాయి. అందువల్ల, వెంటనే వైద్య సాయం తీసుకోవాలి.

## గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ప్రత్యేక చొరవతో పశువులకు నీటి సౌకర్యం

- ఏడాది తర్వాత పశువులకు తాగునీరు - రైతుల్లో ఆనందం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామంలోని పశువుల పాక వద్ద ఉన్న బోరు గత ఏడాదిగా చెడిపోయి ఉండడంతో పశువులకు తాగునీటి సదుపాయం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ప్రత్యేక చొరవ తీసుకొని సదరు బోరుకు మరమ్మతులను మంగళవారం చేయించారు. దీంతో ప్రస్తుతం పశువులకు తాగునీటి సమస్య తీరింది. బోరు పునరుద్ధరణతో గ్రామ రైతులు, పశుపోషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, గ్రామంలో పశుసంవర్ధక రంగంపై ఆధారపడిన రైతులు అధికంగా ఉన్నారని, పశు వులకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటం గ్రామ పంచాయతీ బాధ్యత అని అన్నారు. బోరు చెడిపోవడంతో పశువులకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలియజేయగానే వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు

- అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ ప్రింట్ ు ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, సమాజాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలులో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల వరకు సమర్థవంతంగా తీసుకెళ్లడంలో మీడియా మిత్రుల సహకారం అవసరమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉప్పల్ ప్రింట్ ు ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా హిత కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కుమార్ యాదవ్, కీర్తి సంతోష్ రాజ్, నాగరాజు, ప్రశాంత్, సురేష్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## యువత కోసం మైదానం సుందరీకరణ

- సర్పంచ్ నల్ల మోహన్‌కు అభినందనలు
- యువత ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గ్రామ సర్పంచ్ నల్5మోహన్




**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్ర గ్రామంలో యువతకు ఉపయోగపడే విధంగా గ్రామ సర్పంచ్ నల్ల మోహన్ ఆధ్వర్యంలో మైదానాన్ని అభివృద్ధి చేస్తున్నారు. గ్రౌండ్‌లో మట్టి పోసి చదును చేయడంతో పాటు సుందరీకరణ పనులు చేపడుతున్నారు. ముందు ముందు నిర్వహించనున్న పోలీస్ రిక్రూట్మెంట్, పారామిలిటరీ బలగాలు మరియు ఎస్సెస్సీ జీడీ, (సి ఐ ఎస్ ఎఫ్,సీఆర్పీఎఫ్,బీఎస్ఎఫ్, ఐటీబీపీ,ఎస్సెస్బి ఢిల్లీ పోలీస్ తదితర) నియామకాల కోసం గ్రామ యువత సక్రమంగా ప్రాక్టీస్ చేయడానికి ఈ మైదానం ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా గ్రామ యువత సర్పంచ్ నల్ల మోహన్‌తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం అని పేర్కొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ అతిక్, సహేత్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ మున్సిపాలిటీల్లో 20వ వార్డు సున్నం నరేష్, రాధ 6వ వార్డు శ్రీకాంత్ మరియు 5వార్డు అతిక్, సహేత్ తో పాటు పలువులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రపాల్, మ్యాడం బాలక్రిష్ణ, మెదక్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, బొద్దుల కృష్ణ, గోదాల సాయి, రాగి అశోక్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనారు.

